ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## చెయ్యేరులో మునిగి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతి

అన్నమయ్య జిల్లాలో విషాదం




FRISDAY 22 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 147 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 22 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 147 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 'కాళేశ్వరం కమిషన్' నివేదిక

# పరిస్థితి ఏమిటి?

### అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత చర్యలా? చర్యలు తీసుకున్న తర్వాత అసెంబ్లీలోనా? హైకోర్టు ప్రశ్న.. నేడు వెల్లడిస్తానన్న ఏజీ నీటిపారుదల గౌరవ సలహాదారుగా రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్

**హైదరాబాద్, ఆగస్టు 21 (:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పరిస్థితి ఏంటని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "నివేదికను అసెంబ్లీలో పెట్టడానికి ముందే చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో చర్చించిన తర్వాత తీసుకుంటా రా? కమిషన్ నివేదికపై ఏంచేశారన్న వివరాలు కూ డా ఉండాలి కదా? వాటిని కూడా అసెంబ్లీలో పెడతారా? కమిషన్ నివేదిక ఇచ్చిన 6 నెలల్లో చర్యలు తీసుకోవాలని చట్టంలో ఉంది" అని పేర్కొంది. తమకు అత్యవసరం ఉందని.. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్లు పేర్కొంటున్న నేపథ్యంలో ఈ సమాచారం తమకు కీలకమని చీఫ్‌జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ.. తన వద్ద సమాచారం లేదని, శు క్రవారం తెలియజేస్తానన్నారు.



కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు..

కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలని విజ్ఞప్తి చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామ శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. "కాళేశ్వరం కమిషన్ నివేదికను

## ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు



మాదాపూర్‌లో హైడ్రా హడలెత్తిస్తోంది. అక్రమ నిర్మాణాల పై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ మొదలు పెట్టింది. మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్ లోని ఆక్రమణలపై స్థానిక ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

స్థానికుల ఫిర్యాదుతో..

మాదాపూర్‌లో జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పార్కులు, ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడని తెలపడంతో హైడ్రా రంగంలోకి దిగింది. లే అవుల్‌లో ఉన్న నాలుగు పార్కుల్లో రెండు పార్కులతో పాటు ఐదు వేల గజాల రహదారి, 300 గజాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైనట్లు హైడ్రా గుర్తించింది. ఈ క్రమంలో గురువారం ఉదయమే హైడ్రా అధికారులు అక్కడికి చేరుకొని దాదాపు 16వేల గజాల స్థలాన్ని హైడ్రా రక్షించింది. దీని విలువ దాదాపు 400 కోట్ల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. కబ్జాదారులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెరపడింది



హైదరాబాద్: టాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మెకు తెరపడింది. వేతనాలు 30 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ సినీ కార్మికుల ఫెడరేషన్ ఆగస్టు 4నుంచి సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. దీంతో సినిమాలు, సీరియళ్లు, వెబ్‌సిరీస్‌ల చిత్రీకరణ పూర్తిగా నిలిచిపోయింది.

నిర్మాతలతో పలుసార్లు చర్చలు జరిగినప్పటికీ ఒప్పందం కుదరలేదు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు పలువురు సినీ ప్రముఖులు కూడా జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది.

అయితే ఎఫ్‌డీసీ చైర్మన్, ఫిలిం ఛాంబర్ అధ్యక్షుల చొరవతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడంతో పరిష్కారం లభించింది. ప్రభుత్వ జోక్యంతో లేబర్ కమిషన్ నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. తాజాగా చర్చలు విజయవంతం కావడంతో సమ్మె ముగిసింది. దీంతో రేపటి నుంచి మళ్లీ టాలీవుడ్‌లో షూటింగ్‌లు పునఃప్రారంభం కానున్నాయి

వేతనాలపై కొత్త ఒప్పందం

వేతనాల విషయంలో ఇరు వర్గాల మధ్య 22.5 శాతం పెంపుపై అంగీకారం కుదిరింది. 2 వేల రూపాయల కంటే తక్కువ వేతనం పొందే వారికి మొదటి ఏడాది 12.5 శాతం, రెండవ ఏడాది 2.5 శాతం, మూడవ ఏడాది 5 శాతం పెంపు అమలులోకి రానుంది.

## కేంద్రం మెడలు వంచైనా తీసుకొస్తాం

### చైనా నుంచి యూరియాను తెప్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలం
### అంతర్జాతీయ పరిస్థితుల గురించి చెప్పకుండా గందరగోళం సృష్టిస్తోంది
### దేశవ్యాప్తంగా యూరియా సమస్యలు
### రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేస్తోంది
### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 21 :**

రాష్ట్రంలో సాగుకు సరిపడా యూరియా కేటాయించాలని వానాకాలం సీజన్ మొదలైనప్పటి నుంచి లేఖలు రాస్తున్నా, ఢిల్లీ వెళ్లి విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అరకొరగానే యూరియాను సరఫరా చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కేంద్రం మెడలు వంచైనా సరే... రాష్ట్రానికి యూరియా తీసుకొస్తామన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చైనా నుంచి దిగుమతి కావాల్సిన యూరియాను తెప్పించడంలో కేంద్రప్రభుత్వం



## పార్లమెంటు నిరవధిక వాయిదా

### ముగిసిన వర్షాకాల సమావేశాలు
### 12 బిల్లులకు లోక్‌సభ
### 15 బిల్లులకు రాజ్యసభ ఆమోదం



## హైదరాబాద్ పరిధిలో..100 మంది ట్రాఫిక్ మార్షల్స్

### రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణే వారి పని శిక్షణ ఇచ్చి విధుల్లోకి -సీఎసఆర్‌లో భాగంగా జీతం ఇవ్వనున్న కార్పొరేట్ సంస్థలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 :

వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను.. నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ రంగంలోకి దింపారు. సీఎసఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ) పాలసీలో భాగంగా ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ట్రాఫిక్ విధులు, వాహనాల క్రమబద్ధీకరణపై శిక్షణ పొందిన ఆ మార్షల్స్‌కు. ట్రాఫిక్ పోలీస్ హోంగార్డులు ధరించే యూనిఫాంనే కేటాయించినట్లు సీపీ తెలిపారు. వారికి రూ.20 వేలు జీతంగా నిర్ణయించామని.. కార్పొరేట్ సంస్థలే వారికి ఆ జీతాన్ని చెల్లిస్తాయన్నారు.

మార్షల్స్ అందరూ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో పర్యవేక్షణ, సూచనలకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని.. తమకు అప్పగించిన విధులు మాత్రమే నిర్వర్తించాలని.. పోలీస్ డిపార్ట్‌మెంట్ విధుల్లో జోక్యం



# ‘కాళేశ్వరం కమిషన్’ నివేదిక పరిస్థితి ఏమిటి?

అడ్డంపెట్టుకుని మా ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యతిరేక ప్రచారం చేయాలని చూస్తున్నారు. నివేదిక కాపీ మాకు ఇవ్వకుండానే దానిపై సీఎం, మంత్రులు మీడి యా సమావేశం నిర్వహించడంతోపాటు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నివేదికను అదేరోజు మీడియా మొత్తానికి ఇచ్చేశారు. పత్రికల్లో పూర్తివివరాలు బహిర్గతమవడంతోపాటు దాదాపు 100 వెబ్‌సైట్లలో సమాచారం ఉంది. మేం కూడా ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచే డౌన్‌లోడ్ చేసుకున్నాం. ప్రత్యేక రాష్ట్రం కోసం నా ప్రాణాలు పణం గా పెట్టాను. రాజకీయ నేతలకు పేరు ప్రఖ్యాతులు, కీర్తి ప్రతిష్ఠలు ముఖ్యం. వాటిపై దాడి చేసి, చెడుగా చిత్రీకరించేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు కూ డా నివేదికను అసెంబ్లీలో పెట్టి, విమర్శలు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ఒక వ్యక్తి ప్రతిష్ఠ దెబ్బతినే విధంగా నివేదిక ఇవ్వాల్సి వస్తే కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ ప్రకారం నోటీసులిచ్చి.. సదరు వ్యక్తికి వాదనలు వినిపించుకునే అవకాశమివ్వడంతోపాటు సాక్షులను క్రాస్‌ఎగ్జామినేషన్ చేసే అవకాశమివ్వాలి. ప్ర స్తుత కేసులో మమ్మల్ని సాక్షులుగా పిలిచి.. పూర్తి బాధ్యత మాదే అన్నట్లు నివేదిక ఇచ్చారు. కమిషన్ నివేదికలో మాకు వ్యతిరేకంగా ఉన్న విషయాలకు.. మమ్మల్ని అడిగిన వాటికి పొంతనే లేదు. ఎవరో ఇచ్చిన తప్పు డు సాక్ష్యాలకు మా వాదన వినకుం డా మమ్మల్ని ఎలా బాధ్యులను చేస్తారు? అలాంటి నివేదిక న్యాయసమీక్షకు నిలవదు. ఇందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన ‘లాల్‌కృష్ణ ఆడ్వాణీ’, ‘కిరణ్‌బేడీ’, ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ‘విజయభాస్కర్‌రెడ్డి’ తీర్పులే ఉదాహరణ. ఆ నివేదికను కొట్టేయకపోతే మాకు తీవ్ర నష్టం జరుగుతుంది. నివేదికను అసెంబ్లీలో పెట్టకముందే మధ్యంతర ఉత్తర్వులివ్వాలి” అని పేర్కొన్నారు.

**పిటిషనర్లకు ఇచ్చింది 8బీ నోటీసులే**

రాష్ట్ర ప్రభుత్వం, కాళేశ్వరం కమిషన్ తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు కొనసాగించారు. “కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. నివేదికను అసెంబ్లీ ముందుంచి, దానిపై పూర్తిస్థాయిలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు కమిషన్ నివేదికను బయటపెట్టబోం. కమిషన్ నివేదిక 650 పేజీలు ఉన్నందున.. క్యాబినెట్‌కు సహాయం చేయడానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసి, దానిపై 60 పేజీల సంక్షిప్త నివేదిక తయారు చేశారు. అంతేతప్ప కమిషన్ నివేదికను బయటపెట్టలేదు. నివేదిక కాపీ ఇవ్వలేదని ఆరోపిస్తున్న పిటిషనర్లు ఇద్దరూ ఎమ్మెల్యేలే. వారిద్దరూ అసెంబ్లీకి వచ్చి పూర్తిస్థాయిలో చర్చించవచ్చు. పిటిషనర్లకు ఇచ్చింది సమన్లు కాదు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8బీ నోటీసులే. అది కేసీఆర్, హరీశ్‌కూ స్పష్టంగా తెలుసు. అందుకే అన్ని పత్రాలు అడిగారు. ఏయే పత్రాలు రికార్డుల్లోకి తీసుకోవాలో చెప్పారు. వారు పేర్కొన్న గత తీర్పులు ప్రస్తుత సందర్భానికి వర్తించవు. కమిషన్ నివేదిక అడ్వైజరీ లక్షణం కలిగి ఉండి మార్గదర్శనం చేస్తుంది. దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారే తప్ప ఇప్పటికిప్పుడు ఏదో అవుతుందని తొందర అవసరం లేదు” అని తెలిపారు.

**నివేదిక ఎక్కడి నుంచి వచ్చింది?**

వాదనల సందర్భంగా నివేదికలోని వివరాలు ఎక్క డి నుంచి వచ్చాయని కోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ల న్యాయవాదులు సమాధానమిస్తూ.. ఈనెల 4న సర్కా రు మీడియా సమావేశం నిర్వహించి, విలేకరులకు నివేదిక ఇచ్చిందని తెలిపారు. తాము కూడా ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచే డౌన్‌లోడ్ చేసుకున్నామని, కావాలంటే ఆన్‌లైన్‌లో చూడవచ్చన్నారు. ఏజీ వాదిస్తూ.. నివేదికను బయటపెట్టలేదని, అవి అధికారులు తయారుచేసిన సమ్మరీ అని పేర్కొన్నారు. నివేదికను నేరుగా అసెంబ్లీకి సమర్పిస్తామన్నారు. మరోవైపు పిటిషనర్లు సమర్పించిన కాపీల్లో స్పష్టత లేదని, కొన్ని పేజీలు కనిపించడం లేదని కోర్టు అసహనం వ్యక్తం చేసింది. స్పష్టంగా ఉండేలా కాపీలు ఇవ్వాలని ఆదేశిస్తూ.. విచారణను శుక్రవారానికి వాయిదావేసింది.

# కేంద్రం మెడలు వంచైనా తీసుకొస్తాం

పూర్తి గా విఫలమైందన్నారు. జియో పాలిటిక్స్ పరిస్థితులు వివరించకుండా కేంద్రం గందరగోళ పరిస్థితులను సృష్టిస్తోందన్నారు. పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీల ఆందోళనతో రాష్ట్రానికి ఈ వారంలో 50 వేల టన్నుల యూరియా సరఫరా చేయడానికి అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా గత 5నెలల లోటును కూడా భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా యూరి యా సరఫరాలో సమస్యలుంటే... ఒక్క తెలంగాణలోనే ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని తుమ్మల అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు రైతుల సమస్యను రాజకీయానికి వాడుకుంటున్నారని విమర్శించారు. విదేశాల నుంచి ఇంపోర్టెడ్ యూరి యా రాలేదని, దేశీయ ఉత్పత్తి కూడా సక్రమంగా లేదని బీజేపీ శ్రేణులు నిజాలు ఒప్పుకోవాలని సూచించారు.

యూరి యా కొరతపై జరుగుతున్న ఆందోళనల వెనక కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయని తుమ్మల ఆరోపించారు. అధికారం కోల్పోయిన బీఆర్‌ఎస్ పార్టీ నేతలు... ప్రాజెక్టుల గేట్లుఎత్తుతాం! బటన్లు నొక్కుతాం! అని సొల్లు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ యంత్రాలు, పనిముట్లపై 12 శాతం జీఎస్టీ విధించడం రైతులకు ఆర్థికభారంగా మారిందని, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పనిముట్లు కొనలేకపోతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ పరికరాలను జీఎస్టీ నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ప్రధానమంత్రి మోదీకి లేఖ రాశారు. లేఖ ప్రతులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌లకు పంపించారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు మేలు కలిగేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ అధికారులతో మంత్రి తుమ్మల గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రవాణా సమస్యలుంటే కలెక్టర్లతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్లు యూరియాను బ్లాక్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీలర్లు ఎక్కువ ధరకు యూరియా అమ్మితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. నానో యూరియాను వినియోగించేలా రైతులను ప్రోత్సహించాలని, పట్టాదారు పాసుపుస్తకాల ప్రకారం యూరియా అమ్మే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగంపై రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశంసలు

## వర్షాలపై అప్రమత్తంగా సమన్వయంతో పని చేసిన కలెక్టర్ జిల్లా అధికారులు

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయక చర్యలపై సమీక్ష

## రానున్న వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్



**నాగర్ కర్నూలు ఆగస్టు 21**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ప్రశంసించారు.

గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వరదల వల్ల తలెత్తిన సమస్యలు, వాటి నివారణకు చేపట్టిన చర్యలు, సహాయక చర్యలపై శాఖల వారీగా అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు.ఆర్ అండ్ బి శాఖ అధికారులు వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్న ప్రదేశాలను, వాటి పునరుద్ధరణ పనులను వివరించారు. మున్సిపల్ శాఖ అధికారులు తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులు, వాగులు, ప్రాజెక్టుల నీటి మట్టాలపై సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేపట్టిన చర్యలను వివరించారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక శాఖలు పంటలు, పశువులపై వర్షాల ప్రభావం, రైతులకు అందిస్తున్న సహాయం గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ముందుగానే అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పని చేయడం వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనడంలో అధికారులు మరింత వేగంగా, సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సకాలంలో సమాచారం అందించి సహాయక చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజుల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వరద సమయంలో ముంపు బాధితులకు ఇబ్బందులు పునారావృతం కాకుండా చూడాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఆయా శాఖలకు సంబంధించి వాటి నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ తెలియపరచాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వరద నివారణ చర్యలు ఇప్పటి నుంచే చేపట్టాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రధానంగా పట్టణాలు, గ్రామ ప్రాంతాల్లో ప్రధాన నాలాల పూడికతీత పూర్తి చేయాలని, వరద నీరు బయట నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు ముంపు ప్రాంతాల్లో చేపట్టే సహాయక చర్యల్లో కీలకంగా వ్యహరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ ద్వారా ముందస్తు చర్యలు పక్కాగా చేపడితే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవచ్చన్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కన్నా అత్యధికంగా వర్షపాతం నమోదైన, ఇంకా నెల రోజుల పాటు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, మళ్ళీ అల్పపీడనం కారణంగా అత్యధిక వర్షపాతం నమోదు జరిగే అవకాశం ఉందని, ఎక్కువ వర్షపాతం, క్లౌడ్ బరస్ట్ జరిగితే జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాల ప్రకారం లో లెవెల్ కాజ్‌వేల దగ్గర వర్షపు నీరు ప్రవహించి వాహనదారులు, పాదచారులు వర్షపు నీటిలో కొట్టుకుపోయే సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సహాయ చర్యల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులో ఉంచామన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. వర్షపాత తీవ్రతను గుర్తించి అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. వర్షాల ప్రభావాన్ని జిల్లా వ్యాప్తంగా నిశితంగా గమనిస్తున్నామని, ప్రతి మండలంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరదల వల్ల తలెత్తిన ఇబ్బందులను తగ్గించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని వివరించారు. వారం రోజులుగా కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 14న జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని, వరద నీటి ప్రవాహం కారణంగా లో లెవెల్ కాజ్‌వేలు మునిగిపోయాయని అన్నారు. జిల్లాలోని చెరువులు పూర్తిగా నిండినవి, వివరాలు తెలిపారు.వర్షపు నీటి ప్రవాహం ఉన్న లో లెవెల్ కాజ్‌వేల వద్ద బారికేడ్‌లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌ను మళ్లించి ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో 24%ఇ%7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వర్షాలు, వరదల వల్ల వచ్చిన కాల్‌లకు స్పందించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మండలాల్లో ఎం.పి.డి.ఓ., తహశీల్దార్, ఎస్.ఐ.లతో కూడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో సహాయక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను కమ్యూనిటీ హాళ్లు, ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలకు తరలించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలో ఒక మోస్తరు నుండి మధ్యస్థంగా వర్షాలు కురిసినట్టు తెలిపారు. అంతకుముందు నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని చర్ల తిరుమలపూర్ సిర్సవాడలో ,గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదల ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలను, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులు కలిసి ప్రత్యక్షంగా సందర్శించారు. వరదల కారణంగా రహదారులు, చెరువులు, వాగులు, వంతెనలు, తాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ పొలాలు, విద్యుత్ లైన్లు దెబ్బతిన్న ప్రదేశాలను పరిశీలించి అక్కడి పరిస్థితులను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. ప్రజల సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా పనిచేస్తుందని అని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 21: బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్), ఆపరేషన్ సిందూర్ సహా పలు అంశాలపై అధికార, విపక్షాల నడుమ వాగ్యుద్ధాలతో అట్టుడికిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలూ నిరవధికంగా వాయిదా పడ్డాయి. గురువారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే విపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టించడంతో స్పీకర్ ఓంబిర్లా సభను 12 గంటలకు వాయిదా వేశారు. అప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశాలు జరిగినన్నాళ్లూ విపక్షసభ్యు లు సభ కార్యకలాపాలకు పదేపదే అంతరాయం కలిగించారని ఆయన మండిపడ్డారు.

అటు రాజ్యసభ కూడా.. విపక్షాల నిరసనలతో తొలుత మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. మళ్లీ సమావేశమైన అనంతరం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ఆమోదించి సభను నిరవధికంగా వాయిదా వేశారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివన్ష్.. సభలో అర్థవంతమైన చర్చ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. ఈ సెషన్‌లో లోక్‌సభలో 14 బిల్లులను ప్రవేశపెట్టగా.. 12 బిల్లులను ఆమోదించారు. రాజ్యసభలో 15 బిల్లులను ఆమోదించారు.

# తెరపడింది

అదేవిధంగా, 2 వేల నుంచి 5 వేల రూపాయల మధ్య వేతనం పొందే వారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండు %-% మూడో సంవత్సరాల్లో 5 శాతం చొప్పున పెంపు ఇవ్వాలని నిర్ణయించారు.

పెద్ద సినిమాల కోసం ఆదివారాల్లో పనిచేసే కార్మికులకు ఒకటిన్నర రోజుల పేమెంట్ ఇవ్వనున్నారు. ఇక చిన్న సినిమాల విషయంలో మాత్రం రెండో, నాలుగో ఆదివారాల్లో మాత్రమే ఒకటిన్నర కీల్‌షీట్ పేమెంట్ వర్తించనుంది.

ఇక సినీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనుంది. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధ్వర్యంలో పనిచేయనున్న ఈ కమిటీలో ఇండస్ట్రీ, ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ నెలరోజుల్లో మిగతా సమస్యలను పరిష్కరించే దిశగా చర్చలు జరపనుంది.

# చెయ్యేరులో మునిగి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతి

రాజంపేట, ఆగస్టు 21 : అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు చెయ్యేరు నదిలో ఈతకు వెళ్లి ఇసుక గుంతల్లో మునిగి చనిపోయారు. గురువారం మధ్యాహ్నం రాజంపేట నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజంపేట-రాయచోటి ఘాట్ రోడ్డులోని చెయ్యేరు నది వద్దకు 8 మంది విద్యార్థులు ఈతకు వెళ్లారు. భోజనాలు తీసుకుని గట్టు వద్ద తిని సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. ఇటీవల చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. ఇసుక తవ్వకాల కారణంగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నాలుగు రోజుల కిందట ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షాలు పడడం, దానికితోడు పింఛా డ్యాం గేట్లు ఎత్తడం వల్ల నదిలోకి వరద నీరు చేరడంతో ఇసుక రీచ్‌లోని గుంతలను వీరు గుర్తించలేకపోయారు. దీంతో ఈతకు వెళ్లిన 8 మంది విద్యార్థుల్లో రాజంపేట మండలం గాలివారిపల్లెకు చెందిన సోంబత్తిన దిలీప్ మణి కుమార్(22), కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లె గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రశేఖర్ రెడ్డి(22), పోరుమామిళ్లకు చెందిన పీనరోతు కేశవ(22) ఇసుక గుంతల్లో ఇరుక్కుపోయి మృతిచెందారు. వీరికి ఈత రాకపోవడంతో మునిగిపోయి అక్కిడికక్కడే మృతిచెందారు. మన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విద్యార్థుల మృతదేహాలను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి వారి తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. మిగిలిన ఐదుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# హైదరాబాద్ పరిధిలో..100 మంది ట్రాఫిక్ మార్షల్స్

చేసుకోరాదని స్పష్టం చేశారు. అపోలో హాస్పిటల్స్, యశోద హాస్పిటల్స్, ఎంజే స్కూల్, నిలోఫర్ కేఫ్, సిద్ధార్థ జువెలర్స్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, షా గౌస్ కేఫ్, మహావీర్ ఎస్టేట్స్ వంటి సంస్థల నుండి ఈ కార్యక్రమానికి బలమైన మద్దతు లభించిందన్నారు. మరిన్ని సంస్థలు ముందుకొస్తే.. తద్వారా ట్రాఫిక్ మార్షల్స్ సంఖ్య 500 వరకు పెంచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# 40 ఏళ్ల అజ్ఞాతం వీడి.. లొంగిపోయిన కాకరాల సునీత

## అగ్రనేతలకు సేవలందించిన హరీశ్ కూడా.. ఇద్దరికీ చెక్కులు అందించిన రాచకొండ సీపీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 : నాలుగు దశాబ్దాల అజ్ఞాతాన్ని వీడి.. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులు కాకరాల సునీత, చెన్నూరి హరీశ్‌లకు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు గురువారం చెక్కులను అందజేశారు. సునీతకు రూ.20 లక్షలు, హరీశ్‌కు రూ.4 లక్షల చెక్కులను ఇచ్చిన సీపీ.. వీరికి ఇందిరమ్మ ఇళ్లను ఇప్పించేందుకు కృషిచేస్తానన్నారు. ఇప్పటివరకు తెలంగాణ పోలీసుల ఎదుట 387 మంది నక్సలైట్లు లొంగిపోయారని గుర్తుచేశారు. మావోయిజం సిద్ధాంతానికి కాలం చెల్లిందని వ్యాఖ్యానించారు. గురువారం విలేకరుల సమావేశంలో సీపీ పలు అంశాలపై మాట్లాడారు. “మావోయిస్టు అగ్రనేత, ఎన్‌కౌంటర్‌లో మరణించిన సుధాకర్ జీవిత సహచరిణి సునీత. అప్పట్లో సరైన ఆదాయ వనరుల్లేక చాలా మంది నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. కొంతకాలంగా నక్సల్స్ రిక్రూట్‌మెంట్లు నిలిచిపోయాయి. ఒకవేళ యువత అటువైపు ఆకర్షితులైనా.. భావజాలం నచ్చక తిరిగి వస్తున్నారు” అని సీపీ వ్యాఖ్యానించారు. సునీత సోదరి మాదవి ఇంకా మావోయిస్టు పార్టీలోనే ఉన్నారని చెప్పారు.

**ఇదీ సునీత నేపథ్యం..**

సునీత అసలు పేరు గురుస్మృతి. ఆమె తండ్రి కాకరాల సత్యనారాయణ విప్లవ రచయితల సంఘం(విరసం) సభ్యుడు. 200కు పైగా సినిమాల్లో నటించారు. సునీత 1985లో ఇంటర్ చదువుతూనే.. ర్యాడికల్ విద్యార్థి సంఘం(ఆర్‌ఎసయూ)లో చేరారు. 1986లో పీపుల్స్ వార్ గ్రూప్(పీడబ్ల్యూజీ)లో చేరి, అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అదే ఏడా ది టీఎల్‌ఎన్ చలం అలియాస్ గౌతమ్‌ను పెళ్లిచేసుకున్నారు. సునీత విజయవాడ సెంట్రల్ ఆర్గనైజర్‌గా.. ఆ తర్వాత గుంటూరు సెంట్రల్ ఆర్గనైజర్‌గా, ఆపై నల్లమల డివిజన్ కమిటీ, అనంతరం ఏవోబీ లో చలంతో కలిసి పనిచేశారు. జూన్ 5న అన్నపు రం ఎన్‌కౌంటర్‌లో టీఎల్‌ఎన్ చలం మరణించారు.



# రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి

## పలు కాలేజీలు పాఠశాలలు సందర్శించిన: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్







**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 21/అక్షరం న్యూస్ :-**
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను,పాలిటెక్నిక్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని,రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్యువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు.ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన,అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు.అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని,చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అన్నారు.విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్ధతిలో పాఠాలు నేర్పాలని అన్నారు.

# గ్రామాలలో పడక వేసిన శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 21/అక్షరం న్యూస్ :-**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు.కేసముద్రం కేంద్రంలో ఎంపీడీవోకు ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో ముఖ్యముగా మలేరియా,డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరని అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు.మాది సంక్షేమం ప్రభుత్వం అంటున్న రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదనిఅన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదన్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందుకనే మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి



కందల రంగయ్య, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు పెరుమాండ్ల జానకిరాములు,వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 21/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో గల కావ్య ఏజెన్సీస్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు తో కలిసి ఎరువుల దుకాణాలలో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది. వారు స్టాక్ రిజిస్టర్,బ్యాలెన్స్, పి ఓ ఎస్ మిషన్ బాలన్స్, గోడం బ్యాలెన్స్,స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు తమ షాపులో ఉన్నటువంటి యూరియా నిలువలను ఉంచుకొని ఎవరైనా యూరియా రైతులకు సరఫరా చేయకపోయినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.రైతులకు పిఒఎస్ మిషను మరియు ఆధార్ కార్డు,పట్టాదారు పాసు బుక్ జీరా క్సు ద్వారా మాత్రమే యూరియాను,ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు.ప్రతి ఎరువుల డీలర్లు తమకు వచ్చినటువంటి యూరియా నిలువలను ప్రతిరోజు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారి గారికి తెలియజేయాలని వారు సూచించారు.యూరియా వచ్చిన వెంటనే ఎరువుల డీలర్లు రైతులకు సరఫరా చేయాలని వారు కోరారు. ప్రతి రోజు ఎరువుల నిల్వలను స్టాకు రిజిస్టర్ అప్డేట్ చేయాలని స్టాక్ బోర్డు ద్వారా ప్రతిరోజు నిలువలు రైతులకు కనిపించే విధంగా,బోర్డులు రాయాలని,ప్రతిరోజు తమకు వచ్చే యూరియా నిల్వలను వెంటనే మండల వ్యవసాయ అధికారి కి తెలియజేసి, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో యూరియా పంపిణీ వెంటనే పూర్తి చేయాలని వారు సూచించారు నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు



సూచించారు.ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని వారు సూచించారు.దఫా ల వారీగా యూరియా మండలానికి వస్తున్నందున రైతులు ఎవరూ అధైర్య పడొద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి చరణ్ పాల్గొన్నారు.

# రెడ్డిగాండ్లను.. గాండ్ల జాబితాలో చేర్చవద్దు.

## ఎమ్మెల్సీ నవీన్ తీన్మార్ మల్లన్న కు గానుగ వేదిక రాష్ట్ర నాయకుల విజ్ఞప్తి.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
గానుగ ద్వారా నూనె తీసి అమ్ముకొని జీవించే గాండ్ల కులస్తులలో బిసి బి లో రెడ్డి గాండ్ల వారిని చేర్చరాదని గానుగ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ లెక్కల నగేష్, బొల్లారం సత్యనారాయణ, నులిగొండ శ్రీనివాస్ లు కోరారు.శ్రీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) ఎమ్మెల్సీ మంచిర్యాల వచ్చిన సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందించారు .
రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు గాండ్ల వృత్తి చేయడం ద్వారా రెడ్డి గాండ్ల అనే పేరు వచ్చిందని వాస్తవానికి వారు గాండ్ల కుల బీసీలు కాదని ఈ సందర్భంగా వారికి విన్నవించారు.
బీసీబి లో చేర్చడం ద్వారా ఒక గాండ్ల కులస్తులకే గాక ఆ బీసీ బీ వర్గంలో ఉన్న పద్మశాలి , బలిజ, గౌడ, కుమ్మరి మున్నగు 30 కులాల వారికి కూడా తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా చింతపండు నవీన్ గారు మాట్లాడుతూ సమస్య గురించి పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతానని చేతివృత్తులు చేసుకోనీ జీవిస్తున్న గాండ్ల కులస్తులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో
గాండ్ల తేలికుల దేవ తిలకుల యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, గానుగ వేదిక నాయకులు, అఖిల గాండ్ల తిలకుల సంఘం నాయకులు



బొల్లారపు సత్యనారాయణ రాష్ట్ర కమిటీ సభ్యులు, జక్క%శీ% మారుతి నూనె ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,
బొల్లం ఉమా శంకర్ రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు,వెన్నంపల్లి మురళి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్,జక్కం రవీందర్ మాజీ ఉపాధ్యక్షులు, కొసరి సుధాకర్గుండ్ల లక్ష్మణ్, అమనగంటి రవీందర్, వెన్న%శీ%పల్లి రమేష్, పద్మశాలి సంఘం గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చెయండి.. మహాప్రభో

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 21:**
మండల కేంద్రంలో గుంతలమయంగా మారి వర్షపు నీరు నిలుస్తున్న కంచనపల్లి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అతి రద్దీగా ఉండే కంచనపల్లి రోడ్డుపై గతంలో ఉన్న గుంతలలో వర్షపు నీరు నిండడంతో రోడ్డు పూర్తిగా జలమయంగా మారిందని, ఈ దారి గుండానే మండలంలోని కంచనపల్లి, గబ్బెట, కోడూరు నుండి పాలకుర్తి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు ప్రతి రోజు వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు అన్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే తప్పనిసరిగా వాహనదారులైన. పాదచారులైన రోడ్డుపై ఉన్న గుంతలలో నిలిచిన వర్షపు నీటిలో నుండి వెళ్లాల్సిందేనని, రోడ్డుపై నుంచి వెళ్లడానికి ఎన్నో తంటాలు పడుతున్న ప్రజల రోడ్డు కష్టాలనుతీర్చడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించి పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, కడారి ఐలయ్య, లవకుమార్, అంజనేయులు, అరూరి యాదగిరి. దేవేందర్, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 21 ఆగస్ట్ /అక్షరం న్యూస్ :**
భద్రాచలంలో గోదావరి పరివాహక ప్రాంతం, రామాలయం టెంపుల్ వద్ద కరకట్ట, స్లూయిస్, కునవరం రోడ్లో నూతన కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ పర్యటించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గోదావరి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి బీజేపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 21 ఆగస్టు /అక్షరం న్యూస్ :**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.రామవరం సాధన గ్రౌండ్ నందు అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ తండ్రైన దొరై మెమోరియల్ రెడ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో



గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.ప్రస్తుత తరుణంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆషామాషీ విషయం కాదని పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు.క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాక్షించారు కామేష్ కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతుకురి ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు ఎక్కువ నిధులను కేటాయించడం జరుగుతుందని,భవిష్యత్తులో గ్రౌండ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో వెలెన్ కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీప్రసన్న, మోరె రమేష్,అప్పారావు,అశోక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనం

**-ప్రమాదాలకు నిలయంగా కల్వర్టు రోడ్డు**
**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అధ్వానంగా కల్వర్టు రోడ్డు**
**-పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు..**

**జఫర్ గడ్,ఆగస్టు21,అక్షరం న్యూస్: జనగామ జిల్లా**

జఫర్ గడ్ నుండి స్టేషన్ ఘన్పూర్ ప్రధాన రహదారిపై ఇటీవల కాలంలో ఉప్పుగల్లు నుండి పాలకుర్తి రిజర్వాయర్ కి వెళ్లే కెనాల్ కాల్వ కాంట్రాక్టర్,ప్రధాన రోడ్డుపై కల్వర్టును నిర్మించడం జరిగింది. ఈ కల్వర్టు నిర్మించి మొరం పోసి బీటీ రోడ్డు పోయాలి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కల్వర్టును మట్టి పోసి వదిలేయడంతో రోడ్డు మొత్తం బురద మయంగా ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితిగా ఉంది. రోడ్డును సక్రమంగా నిర్మించేందుకు, అధికారులు కాంట్రాక్టర్లకు చెప్పకుండా నిర్లక్ష్యం వహించడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. తాత్కాలిక మట్టితో రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డు మొత్తం బురదమయంగా మోకాళ్ళ లోతుగా నీరు నిలవడంతో మినీ స్విమ్మింగ్ ఫుల్ ను తలపిస్తుంది.దీని వలన ప్రయాణికులు చాలా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అలాగే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉంది. దీనిని వెంటనే స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం డాంబర్ రోడ్డుతో నిర్మించేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా



ఈ రోడ్డు వెంబడి నిత్యం రద్దీగా ఉంటుంది. వారం రోజుల్లో కల్వర్టు రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను ప్రయాణికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గిరిజనుల అభ్యున్నతికే వనవాసీ

## జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం

భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 21/ అక్షరం న్యూస్/ɾ-

గిరిజనుల అభ్యున్నతి కొరకే వనవాసీ కళ్యాణ పరిషత్ ఏర్పాటయిందని సంస్థ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ అన్నారు. చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి యాలం నవిత తిరుపతి ల కుమార్తె దర్శిక ద్విజ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు 25 కేజీల బియ్యం కూరగాయలు నిత్యావసర సరుకులను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడారు. దేశ వ్యాప్తంతగా ఉన్న గిరిజనులలో చైతన్యం నింపేందుకు వనవాసీ సేవలను అందచేస్తున్నట్లు వివరించారు.గిరిజన విద్యార్డులకు విద్యను అదించేందుకు దేశ వ్యాప్తంతగా 526 రాష్ట్రాలలో వనవాసీ విద్యార్థి నిలయాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఛత్తీస్ఘడ్ లోని జస్ పూర్ లో ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన సంస్థ నేడు దేశ వ్యాపితంగా 256 విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి వేలాదిమంది విద్యార్డులకు విద్యను అందిస్తుందని వెల్లడించారు. ఇందుకు గాని గిరిజన అభ్యున్నతి కొరకు ఏడు లక్షల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలను అందచేస్తున్నారని వివరించారు. పంచాయతీ కార్యదర్శి యాలం నవిత మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్థ చేస్తున్న సేవలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని వెల్లడించారు. విద్యతో పాటు జాతీయ భావం, దేశభక్తి పెంపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్డుల నడవడిక క్రమ శిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. విద్యార్డులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని చదువుపై శ్రద్ధ వహించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నిలయం పేద గిరిజన విద్యార్డులకు అందింస్తున్న సేవలను గుర్తించి దాతలు సహకారం అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్డుల చదువులకు సహకరించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. విద్యార్థి నిలయం కు బియ్యం కూరగాయలు




అందచేసిన దాతలకు నిలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాద్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్)**


ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పీసీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల సాధనకు ఈనెల 23న హైదరాబాద్లోని ఇందిరాపార్క్?వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఈ ధర్నాను విజయవంతం చేయాలని డి టి ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.ముస్తాబాద్ మండలం లో డిటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం లో భాగంగా పలు పాఠశాల లు సందర్శించిన సంఘ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, చాలా సహనంతో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకువచ్చిన కూడా, మంత్రివర్గ ఉప సంఘం పేరుతో, అధికారుల కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వస్తున్నదన్నారు.అనేక ఖాళీలు ఏర్పడి విద్యావ్యవస్థ నిర్వీర్యమయేస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదని, పెండింగ్ బిల్స్??సంవత్సరాల తరబడి మంజూరుకు నోచుకోవడం లేదన్నారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా ఐదు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, పీఆర్సీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్??, ఆశ్రమ పాఠశాల సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉంటూ వస్తున్నాయని, ఉద్యోగుల, పెన్షనర్ల నగదు రహిత వైద్య చికిత్స కోసం చర్యలు చేపడుతామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.



ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గడ్డం లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు బాధవేని అంజా గౌడ్ ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ సంఘ నాయకులు లక్ష్మణ్, గణేష్, రవీందర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎంపీడీవో శైలజ రాణి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగిరి మండలం ఉప్పట్ల కేసారం లోని ఈజీఎస్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి తెలిపారు. ఇందులో మొబైల్ నంబర్, అడ్రస్ అప్డేషన్ కానీ చేసుకొనే సౌకర్యం కలదు. ఓటర్ కార్డు, నివాస ధృవీకరణ పత్రములను ప్రూఫ్ కోసం తీసుకొని రాగలరు. మూడు రోజుల వరకు సేవా కేంద్రం ఉంటుంది కావున రామగిరి మండలం లోని ప్రజలందరూ ఇట్టే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రెండేళ్ల క్రితం ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద సిఐఎస్ఎఫ్ దాడికి నిరసనగా నేడు నల్ల బ్యాడ్జీల ప్రదర్శన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం**

ఎన్టీపీసీ లేబర్ గేట్ 2 కార్మికుల హక్కుల కోసం నిరసన తెలియచేసే క్రమములో ఎన్టీపీసీ యాజమాన్యం చొరవతో సి.ఐ.స్.ఫ్ జవాన్లు 2022 ఆగస్టు 22 న కార్మికులపై మరియు జే. ఏ.సి నకులపై లాఠీలతో దాడిచేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టి నందుకు నిరసనగా శుక్రవారం శుక్రవారం ఉదయం కార్మికులందరు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియచేలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. కార్మికులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలునివ్వడం జరిగినది. జె ఏ.సి.నాయకులకు సహరించి పెద్దయెత్తున ఈ నిరసన కార్యక్రమం విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను యాజమాన్యానికి తెలియచేయాలని కోరారు

## మహిళ సంఘం భవనానికి నిధులు మంజూరి ఇవ్వండి.



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 21:**

మండలంలోని కోడూరు గ్రామంలో మహిళ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు, మహిళ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గ్రామస్థులు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు.మహిళల కోరిక మేరకు ప్రగతి గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చాగంటి అంజయ్య, జోగు గట్టయ్య, పూజారి మదన్మోహన్, గౌరిగె భాస్కర్, చంద్రయ్య, మహిళ సంఘం అధ్యకురాలు పూజారి శ్రీలత, బండ మల్లమ్మ, గాదె సోమక్క, సట్ల యాకమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం లోని డబ్బులు చోరీ

**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన పొద్దుటూరి శ్యామ్ రెడ్డి అను అతను గురువారం రోజున ఉదయం 10:30 కు పట్టణంలోని ఎస్ బి ఐ బ్యాంకు నందు తన ఖాతా నుండి 1,90,000 విడిపించుకుని తన ద్విచక్ర వాహనం ఏపీ 15 4466 గల ద్విచక్ర వాహనంలో ముందు బ్యాగ్ లో పెట్టుకుని పట్టణంలోని కిరణం షాప్ లో సామాన్లు తీసుకుందామని లోపటికి వెళ్ళి వచ్చేసరికి బ్యాగులో ఉన్నటువంటి డబ్బులను గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడి డబ్బులు చోరికి గురైనట్లు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు21**

:జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని కో మల్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ ను సహచర ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలో శాలువాలతో సన్మా నించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయుడు జాన్ సుందర్ రావు, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, మాధవి. పుష్ప, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నామపూర్ లో విషాదం: అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండలం పరిధిలోని నామపూర్ గ్రామంలో బుధవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది.బీగ్రామానికి చెందిన బిట్ల మల్లయ్య (70) అనే వృద్ధుడు తన ఇంటి ముందు రేకుల షెడ్ లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది స్థానిక ఎస్ ఐ గణేష్ తెలిపిన వివరాలప్రకారం.మల్లయ్య గత సంవత్సరాలుగా ఫైల్స్ ఇతర వ్యాధులతో బాధపడుతున్నారు. కొంతకాలంగా సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ అనారోగ్య సమస్యలతో మానసికంగా కుంగిపోయిన మల్లయ్య రాత్రి సమయంలో జీవితం పైన విరక్తి చెంది ఉరి వేసుకొని మృతి చెందాడాని తెలిపారు.మృతుని కొడుకు బిట్ల బాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ ఒక ప్రకటన లో తెలిపారు

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి**





**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 21 (అక్షరం న్యూస్)**

కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా

**కోరుట్ల ఆగస్టు 21 (అక్షరం న్యూస్)**

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో యూరియా కోసం నాన్న తిప్పలు పడుతున్నామని కల్లూరు మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వనతడుపుల అంజయ్య అన్నారు. మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం రోజున రైతులందరు రోడ్డుపై ధర్నా చేశారు. రైతుల బాధల్ని అర్థం చేసుకొని యూరియాను అందించవలసిందిగా డిమాండ్ చేశారు. పైరుకు సకాలంలో యూరియా అందనట్లయితే పైరు ఎదుగుదల ఉండకుండా మిగిలిపోయి పంట రావడం ఉండదని. అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు సిహెచ్ జగన్ రావు, భూమా గౌడ్ , సోమిశెట్టి నడ్పి మల్లయ్య, పెద్ద మల్లయ్య గుర్రాల నర్సయ్య, బల్లాని వెంకటి, నాగనూరి నారాయణ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠ రథముకు గోలి రమణయ్య 50 వేల విరాళం



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 21 అక్షరం న్యూస్**

కాల్వశ్రీరాంపూర్. మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం కోసం వైకుంఠ రథం తో పాటు బాడీ ఫ్రిడ్జ్ కోసం కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన గోలి రమణయ్య 50,000 రూపాయలు విరాళంగా శ్రీరాంపూర్ వైకుంఠ రథం ట్రస్ట్ కు గురువారం అందజేశారు. గోలి రామునయ్యతో పాటు పొన్నమనేని దేవేందర్ రావు, నక్కలగిరి, కె, కనుకయ్యలు పదివేల రూపాయల చొప్పున విరాళం అందజేశారు. వీరితోపాటు మీర్జంపేటకు చెందిన గూడపు సాంబశివరెడ్డి రూపాయలు 5000 విరాళంగా అందజేశారు. మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలకు ఉపయోగించే వైకుంఠ రథమునకు దాతలు విరాళాలు అందించి ఆదుకోవాలని ట్రస్ట్ కన్వీనర్ మూల రమణారెడ్డి దాతలను కోరారు. ఈ సందర్భంగా 9949633181 ఈ నంబరుకు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, పులి కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిరుపేద ఆటో డ్రైవర్ కు శ్రీ సీతారామ సేవా సమితి చేయూత – భార్య దశ దినకర్మ కోసం నిత్యవసర సరుకులు పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భార్యను కోల్పోయిన విషాదంలో ఉన్న ఓ ఆటో డ్రైవర్.. ఆర్థిక ఇబ్బందుల్లో దశ దినకర్మ చేయడానికి చేతిలో చిల్లిగవ్వ లేక, భార్య కర్మ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో తెలియక తల్లడిల్లిపోతున్నాడు. విషయం తెలిసిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు మేమున్నాం అంటూ.. మానవత్వంతో స్పందించారు. అండగా నిలిచి.. ఆర్థిక సహాయం చేసి.. మానసిక ధైర్యాన్ని కల్పించారు. వివరాల్లోకి వెలితే...ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన కొప్పుల శ్రీనివాస్ అనే నిరుపేద ఆటో డ్రైవర్ కుటుంబానికి, శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందుల్లో తల్లడిల్లుతున్నాడు. ఇటీవల ఆటో డ్రైవర్ శ్రీనివాస్ భార్య సుశీల అనారోగ్యంకు గురయ్యింది. ఆమె చికిత్స కోసం శ్రీనివాస్ 10 లక్షల రూపాయలు వరకు అప్పుచేసి ఆస్పత్రిలో ఖర్చు పెట్టాడు. అయినా పాపం కోలుకోలేని సుశీల ఇటీవల మృతి చెందింది. శుక్రవారం దశ దినకర్మ నిర్వహించడానికి కూడా డబ్బులు లేకపోవడంతో, ఆటో డ్రైవర్ మానసికంగా కృంగిపోతున్నాడు. విషయం తెలిసిన శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించారు. సేవా సమితి సభ్యులు గ్రూప్ ద్వారా అందించిన రూ.2,500వేలు తోపాటు గ్రూపు సేవా సమితి సభ్యుడు కార్తీక్ అందించిన రూ.2,000వేలు, మరో సభ్యురాలు బిల్లా శ్రీదేవి అందించిన రూ.500 సేకరించిన గోలివాడ చంద్రకళ మొత్తం పోగైన రూ.5,000లతో 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను గురువారం ఆటో డ్రైవర్ శ్రీనివాస్ కు చంద్రకళ అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బిల్లా శ్రీదేవి, రాజ్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల ధారణ స్వాములకు 21 రోజు భిక్ష ఏర్పాటు



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పంచముఖ హనుమాన్ దేవాలయం లో హనుమాన్ స్వాముల మాల ధారణ అయినా అటువంటి స్వాములకు 21 వ రోజు అన్న పసాద్ ని పొనగంటి మమత-రవికుమార్ లు బిక్షగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అతి ముఖ్యమైన శ్రావణమాసం లో హనుమాన్ స్వాముల మాలధారణ అయినటువంటి స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మమత రవికుమార్ దంపతులను హనుమాన్ మాలధారణ స్వాములు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 24 నుంచి చొప్పదండి శాసనసభ నియోజకవర్గం నుంచి జనహిత పాదయాత్ర ప్రారంభం...

## మంత్రి పొన్నం ప్రభాకర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 24వ తేది చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కుర్భ్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తారని ఆయన చెప్పారు.ప్రతి జిల్లాలో ఒక నియోజక వర్గంలో మొదట దశలో ఈ పాదయాత్ర నిర్వహించ బడుతుందని, ఉమ్మడి జిల్లాల వారీగా ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, అనుబంధ సంఘాలు, పార్టీ అభిమానులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం గత 19 నెలలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో నేరుగా చర్చించటం, వాటి లబ్ధి, లోపాలు, సమస్యలను తెలుసుకోవటం, ప్రజల కష్టాలు విని వారికి అండగా నిలబడటమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ పాదయాత్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో కొనసాగుతుందని ఆయన చెప్పారు.



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ యాత్రను కోఆర్డినేట్ చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర సమన్వయ బాధ్యతలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు."ఈ కార్యక్రమంలో మేము ముగ్గురు మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, పార్టీకి చెందిన ముఖ్య నేతలు పాల్గొంటారు. 24వ తేదీ సాయంత్రం గంగాధరలో బస ఉంటుంది" అని మంత్రి తెలిపారు.25వ తేదీ ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొంటారని చెప్పారు.కరీంనగర్ జిల్లా మహిళా సంఘాలకు పెట్టింది పేరు అని గుర్తుచేస్తూ – వడ్డీలేని రుణాలు పొందిన వారు, ఆర్టీసీ బస్సుల యజమానులు, సోలార్ యజమానలు, ఇందిరా క్యాంటీన్ నిర్వాహకులుగా ఉన్న మహిళలతో పీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇన్చార్జి ప్రత్యేకంగా సమావేశం అవుతారని తెలిపారు.అలాగే జిల్లా ముఖ్య కార్యకర్తలతో ఇష్టాగోష్టి కూడా నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజేందర్ రావు, పద్మాకర్ రెడ్డి, అంజన్ కుమార్ భాస్కర్ రెడ్డితో పాటు అనుబంధ సంఘాల నేతలు సమన్వయం చేస్తున్నారని ఆయన వివరించారు.

# ఎన్నికల సంఘం రాజీనామా చేయాలంటూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




భారత ఎన్నికల సంఘం పూర్తిగా వైఫల్యం చెందిందని, బీహార్లలో లక్షల ఓట్లు తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం పూర్తిగా వైఫల్యం చెందిందని, బీహార్‌లో లక్షల ఓట్లు తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ బిజెపి జేబు సంస్థలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పోలైన ఓట్లలో భారీ తేడాలు కనిపిస్తున్నప్పటికీ సమాధానాలు ఇవ్వకుండా బెదిరింపు ధోరణి ప్రదర్శిస్తున్న ఎన్నికల సంఘంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, అందువల్ల రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలోని అన్ని స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ప్రశ్నించే గొంతుకనే అణచివేస్తోందని విమర్శించారు. తెలంగాణ రైతులకు అవసరమైన 12 నుండి 15 లక్షల టన్నుల యూరియాకు బదులుగా కేంద్రం కేవలం 7 లక్షల టన్నులు మాత్రమే కేటాయించడం సరైంది కాదని వెంటనే సరిపడా ఎరువులు సరఫరా చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కట్ట రమ, నంది రామయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్, ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, ఈసంపెల్లి రాజేందర్, పురంశెట్టి బాబు, పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంతం, బుషిపాక దేవయ్య, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.ఇది పూర్తి వార్తా శైలిలో ఉంది. మీరు కోరుకుంటే దీన్ని ఇంకా చిన్నగా (చిన్న వార్తా బులెటిన్ లా) కుదించి ఇస్తానా?

# ఘనంగా గొట్టిముకుల సురేష్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 21 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్త దానం శిబిరం బీజేవైఎం నాయకులు రేండ్ల వేణు ఆధ్వర్యంలో దాదాపు 30మంది యువకులు రక్తదనం చేయడం జరిగింది అదేవిధంగా పెద్దపల్లి జెండా చౌరస్తాలో బీజేపీ నాయకులు లింగంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈసందర్భంగా నాయకులు మాట్లా డుతూ సురేష్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలో ఉంటూ పెద్దపల్లి నియోజకవర్గంలో జీఎస్ఆర్ యువసేన ద్వారా గత 12 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు భవిష్యత్తులో సురేష్ రెడ్డికి భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ఇవ్వాలని వారు ప్రజాసేవలో ఇంకా నిత్యం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో నాయకులు బాల్త ప్రశాంత్ గజ్జెల శ్రీనివాస్ భాను ప్రకాష్ వేణుగోపాల్ కోతుల సంజీవ్ సోన్నాయితేకం రాజ్ అఖిల్ బన్నీ వంశీ తిరుపతి చింటూ ప్రశాంత్ వేణు అక్షయ్ తదితరులు పాల్గొన్నారుద.

# గర్భిణీలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**

గర్భిణీలు బాల్ంతలు శిశువులు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డి డబ్ల్యూ ఓ వేణుగోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించడం జరిగింది. మూడు రోజులపాటు ఈ క్యాంపును శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పుష్పలత తెలిపారు. ఇందులో ఫేస్ రీ గ్ర్నిజేషన్ ఆధార్ కార్డు అప్డేట్ లేనివారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు మహిళలు బాలంచలు, చిన్నారి లను ఈ ఆధార్ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్యాల భాగ్య తదితరులు పాల్గొన్నారు.""""



## ఈనెల 23న కల్వచర్లలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్ :**
శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామోత్సవంలో భాగంగా ఈనెల 23 శనివారం రోజున రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం వేడుకను నిర్వహిస్తున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ వేడుకలో మొదట కల్వచర్ల బస్టాండ్ నుండి శివాలయం వరకు స్వామివారి పల్లకీ సేవ వేడుక అనంతరం శివాలయంలో భక్తులచే శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హెూమం, స్త్రీ మూర్ధులచే కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, శ్రీ సత్యసాయి అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమములు నిర్వహణ, అనంతరం గ్రామ సేవకులైన పారిశుధ్య, ఆశా కార్మికులకు, వైద్య సేవకులకు చిరు సత్కారం. భీమరథ శాంతి, కన్వీనర్ సందేశం, మంగళ హారతి, మహా ప్రసాదం పంపిణి. నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసే ఇంటింటా సాయి-ప్రతిఇంటా సాయి మొదలగు కార్యక్రమములు జరుగునని అందరు హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

## ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు**

**భూ సమస్యల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 21 అక్షరం న్యూస్**
భూ భారతి పోర్టల్‌లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారం ఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.

వాటిలోలి
1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్‌లి
2. భూ విస్తీర్ణ సవరణలి
3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్‌లి
4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణలి
5. పెండింగ్ మ్యూటేషన్‌లి
6. పెండింగ్ సక్సేషన్‌లి
7. నాలాలి
8. కోర్ట్ కేసు పిపిబి మరియులి
9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుటలి వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**: గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి**

**అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు అభ్యర్థనలను, సందేహాలు, తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి.??మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు.??అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి. మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి.?? ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపల ఏర్పాటు చేయకూడదు అన్నారు.??అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి.??అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి.??సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి.??వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి. భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు??పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి.??ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఐ రమేష్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 21 అక్షరం న్యూస్: రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని సబ్ స్టేషన్ నుండి అడ్రియాల పోచమ్మ ఆలయం వరకు ఓవర్ద్ లైన్ పక్క నుండి రోడ్డు వేయడం, త్రీ సీమ్ పంచ్ ఎంట్రీ వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయడం, మొక్కలను నాటడం, ఓసిపి-1 సి.హెచ్.పి క్యాంటీన్ భవనం మరమ్మతులు చేయడం, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గదిని నిర్మించడం, సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సీలింగ్, ఏ.సి లను మరమ్మతులు చేయడం, డైనింగ్ హాల్ లో సీలింగ్ చేయడం, చెట్ల పొదలను తొలగించి పూల మొక్కలు నాటడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ప్రవేశ ద్వారం వద్ద నీరు ఆగకుండా చేయడం, యోగా కేంద్రం చుట్టూ ఉన్న చెట్ల పొదలను తొలగించడం, ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ లో మహిళా ఉద్యోగులకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, ఫిజియోథెరపీ పరికరాలను అమర్చడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, కోల్ కారిడార్ రోడ్డును ఓసిపి-1 సైలో బంకర్ వరకు విస్తరించడం, సెంటినరీ కాలనీ తెలంగాణ సెంటర్ వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మించడం, హౌస్ బిల్డింగ్ లోన్ రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు త్వరగా ఇవ్వాలని, సెంటినరీ కాలనీ జోన్-1, కృష్ణానగర్ కాలనీ మధ్య గల ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటు చేయడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.
ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, పరిపూర్ణ చారి, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, కె.జనార్ధన్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయ్ భాస్కర్, కళ్యాణ్ చక్రవర్తి, నాగేశ్వర రావు, పాపయ్య, షబ్బీరుద్దీన్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పవర్ హౌస్ దుర్గ మాత ఆలయం వద్ద నూతన పార్క్ ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శ్రీ దుర్గ మాత దేవాలయం ఓల్డ్ 18 మె.వా పవర్ హౌస్ వద్ద గురువారం నూతన పార్క్ ప్రారంభోత్సవం, అన్నప్రసాద వితరణ షెడ్డు శంఖుస్థాపన కార్యక్రమము ఆర్జీ. 1 జిఎం శ్రీ డి. లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యానారాయణ రావు మరియు వారి సతీమణి శ్రీమతి హరిణి సత్యానారాయణ రావు ముఖ్య అతితులుగా హాజరయి వివిధ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన డైరెక్టర్ దంపతులకు మొదట ఆలయ ఆవరణలో అమ్మవారి సన్నిధిలో వేద పండితులు పూర్ణ కుంబ స్వాగతం పలికి అమ్మవారికి అర్చన అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారి ప్రక్కన నూతనముగా చేపట్టిన పార్కులో మొక్కలు నాటడం జరిగినది. మరియు భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ షెడ్డు శంఖుస్థాపన పూజ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు ఆన్నధానం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వచ్చిన డైరెక్టర్ .సత్యానారాయణ రావు , వారి సతీమణి శ్రీమతి హరిణి దంపతులకు ఆలయ కమిటి సభ్యులు ఘనంగా పులబోకెలు అందజేసి శాలువాలతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నూతనముగా తీర్చిదిద్దిన పార్కును సుమారు 5 లక్షల అంచన వ్యయంతో వివిధ రకాల ఫల, పుష్పాది మొక్కలతో చూపరులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో ఉట్టి పడేలా ఇచ్చుటి దుర్గ మాత అమ్మవారి దర్శనానికి వచ్చు భక్తులు మరియు రాజీవ్ రహదారి ప్రక్క రోడ్డు నుండి వెళ్ళు వాహన దారులకు పాదచారులకు ఈ పార్క్ ఎంతో సేదా తీరుటకు ఉపయోగాములో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.ఐ నాయకులు మల్లేష్, యస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, ఏజెంట్స్ చిలక శ్రీనివాస్, యల్. రమేష్, ఏరియా ఇంజనీర్ రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, అధికారులు బీమా జితేందర్ సింగ్, కర్ణ, వరప్రసాద్, నాగేశ్వరరావు, లక్ష్మి రాజు, వీరా రెడ్డి, సాంబశివరావు మరియు ఆలయ కమిటి సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

**.... తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభాలు..... జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 21 అక్షరం న్యూస్**
ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తక్కువ పెట్టుబడులతో రైతులు ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.
ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు గురువారము రోజున పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాత్తుపల్లి గ్రామములో శ్రీ ఏల్లంకి శ్రీనివాస్ వ్యవసాయా క్షేత్రములో మేఘ ప్లాంటేషన్ లో భాగంగా 42ఎకరాలలో అయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి అన్నారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....
1.ఆయిల్‌పామ్ మొక్కలు నాటినప్పుడు గుంతలలో 250 గ్రా డిఎపి,వేప పిండి, వర్మి కంపోస్ట్ 50 గ్రా పోరెట్ గుళికలు వేసి మొక్కను నాటు కావాలి.
2.ఎట్టి పరిస్తితులోనూ ఆకులను కత్తిరించరాదు మరియు మొక్కను దగ్గరకి కట్టరాదు.
3.మొక్కలకు కాలానుగుణంగా ఎంత మోతాదు నీరు ఇవ్వలో అంతే పరిమాణంలో ఇవ్వాలి.
4. మోతాదుకు మించి ఎరువులను వాడరాదు.
5.ఇది వారానికి రెండు సార్లు ఆదాయాన్ని ఇచ్చే పంట.
6.మార్కెట్ సమాస్య లేని పంట.
దేశంలో ఆయిల్ పామ్ పంట కున్నా డిమాండ్ మారే ఇతర పంటలకు లేదు.
7.జనుము, జిలుగ,వంటి మొక్కలు నాటినట్లయితే ఉష్ణోగ్రత తగ్గించిమొక్క ఆరోగ్యంగా పెరుగుతోంది అన్నారు.
8.మూడు సంవత్సరాల వరకు వివిధ అంతర పంటలు వేసినప్పటికీ నాలుగు సంవత్సరాల పైబడిన ఆయిల్ మామ్ తోటలో కూడా వివిధ పంటలైన బొప్పాయి, కోకో, మునగ, అల్లం, పెప్పర్ వంటి పంటలను అంతర పంటగా వేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.
9.కోతులు,పందుల బెడద ఉండదు.
10.ఒక ఎకరానికి సంవత్సరానికి 4200 రూపాయల సబ్సిడీ వస్తుందని. ఈ సబ్సిడీ నాలుగు సంవత్సరాలు వస్తుందని.
11.రెండున్నర సంవత్సరాలు దాటిన తోటల్లో వివిల్స్ విడుదల చేయాలని సూచించారు.
ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ సాగు మొక్కలకు, బిందు సేద్యానికి సబ్సిడీ కలదు మరియు బిందు సేద్య పరికరాల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువసార్లు నీటిని మొక్కలకు అందించాలని సూచించారు మరియు నీటితోపాటు ఎరువులను కూడా బిందు సేద్య పరికరాలతో ఇవ్వాలని వివరించారు, ఈ విధానాన్ని ఫర్టిగేషన్ అంటారు.
ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 2025 -26 సంవత్సరానికి గాను 2500 ఎకరాలు జిల్లాకు లక్ష్యంగా ప్రభుత్వం కేటాయించిందన్నారు అందువలన రైతులందరూ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. పెగడపల్లి గ్రామానికి చెందిన రైతు పత్తి శ్రీనివాస్ రెడ్డి తన 2 ఎకరాలలో మూడో పంట ఉత్పత్తి చెక్కులు జిల్లా అధికారుల చేతుల మీద అందచేయ్యడం జరిగింది..
ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి గారు,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున , ఏ ఇ ఒ ఈశ్వర్, హెచ్ ఇ ఓ బి రాము,
తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా ప్రైవేట్ కంపెనీ సీఈవో శ్రీ కేశు కళ్యాణ్‌కర్, ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, డ్రిప్ కంపెనీ కోర్డినేటర్ తిరుపతి రావు, మనోహర్ రైతులు పత్తి శ్రీనివాస రెడ్డి, గొడుగు స్వామి పాల్గొన్నారు.

### హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ప్రణవ్..





**కరీంనగర్/ హుజురాబాద్/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**
హుజరాబాద్ పట్టణంలోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నేటి నుండి పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

### –ఇల్లందకుంట ఎంపీడీవో రాజేశ్వరరావు

**కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**
ఇల్లందకుంట మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలో శుక్రవారం నుండి పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు పత్రికేయులతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైనటువంటి పనులను పర్యవేక్షించి, పూర్తి అయిన పనులను ప్రారంభిస్తున్నట్లు, ఇప్పటివరకు ప్రారంభం కానీ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించిన ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



గ్రామాల్లో ఉపాధి హామీ పథకం భాగంగా చెరువులు, కుంటలు, కాలువలను, మరమ్మత్తులు చేసిన ఉపాధి హామీ కార్మికులతో కలిసి పని చేసిన వికలాంగులు ఎవరైనా ఎక్కువ పని దినాలు చేసి ఉంటే, అలాగే పచ్చదనం పరిశుభ్రత కోసం పనిచేసిన , మల్టీ పర్పస్ వర్కర్ గా పనిచేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ ప్రతిభను కనబరిచిన కార్మికులను సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## కవ్వంపల్లి సత్యనారాయణను పరమర్శించిన పోలాడి రామారావు



**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 21/అక్షర న్యూస్:**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణను ప్రజా సంఘాల జాతీయ నాయకులు పోలాడి రామారావు గురువారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి వెల్లి పరామర్శించారు.ఎం ఎల్ ఏ సోదరుడు రాజేశం అనారోగ్యం తో బుధవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రామారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతిని చిత్ర పటానికి పూలమాలలు వేసి పోలాడి నివాళులర్పించారు.

### ఎటు చూసినా కూల్చివేతలే ...

# స్మశానాన్ని తలపిస్తున్న గోదావరిఖని

## – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని ప్రాంతంలో ఎటు చూసినా ఇండ్లు భవనాలు దుకాణాలకు కూల్చివేతలతో వల్లకాడును తలపిస్తోందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్య హరీష్ రెడ్డి అన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా వ్యాపారులకు సంబంధించిన భారీ షాపింగ్ భవనాలను కూల్చివేయడం చట్ట వ్యతిరేక చర్యలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో అక్రమ నిర్మాణాల పేరిట గత రెండు రోజుల నుంచి వ్యాపార సంస్థలకు సంబంధించిన బిల్డింగ్ లను రామగుండం కార్పొరేషన్ అధికారులు కూల్చివేస్తున్నారు. కూల్చివేతలు జరుగుతున్న ఈ ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి, వ్యాపారులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అనాలోచిత నిర్ణయం వల్ల వేలాది మంది వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భారీ






యంత్రాలతో బిల్డింగ్ లను నేలమట్టం చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఎవరైనా అడ్డుపడితే పోలీసులతో భయపెట్టిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం వ్యాపారులు తమ సామాగ్రిని తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ఎమ్మెల్యే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నాడని చీదరించుకున్నారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో అందులో ఉన్న సామాగ్రిని తరలించే క్రమంలో వారికి గాయాలైతే, నష్టం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ప్రజలు ఇచ్చే తీర్పుతో ఎమ్మెల్యే ఇక్కడి నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

### మానకొండూరు ఎమ్మెల్యే ను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**
కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మార్కెట్ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, మార్కెట్ డైరెక్టర్ సూర్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాల్, తదితరులు పాల్గొన్నారు.
మొక్కల పెంపకం ద్వారానే పచ్చదనం

## పచ్చదనంతోనే పర్యావరణం పరిరక్షణ

### జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్




**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్:**
మొక్కల పెంపకం ద్వారానే పచ్చదనం పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో పలురకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరి డా.కె. గణేష్ , డా. కె రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగాధిపతి సీ. రాజకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా రవి, రవీందర్, సాయికుమార్, ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 21 అక్షరం న్యూస్**



భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి రూరల్, ఆగస్టు 21 అక్షరం న్యూస్**
బీసి హస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహర పదార్దాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లిబాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది

..., ప్రజల్లో నమ్మకం, భరోసా కల్పించాలి

: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

..ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి

# 24లి7 ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 21 అక్షరం న్యూస్‌బీ**
పోలీసులు ప్రజల భద్రత, రక్షణ, బాధితులకు న్యాయం చేయడానికి 24లి7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ అధికారులు పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలనీ పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ గారు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ధర్మారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ గారు పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కవ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ, గ్రామ పంచాయతీ, రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. లిపెద్దపల్లి జిల్లాలో ధర్మారం పోలీస్ స్టేషన్ ముఖ్యమైనది. ఈ ప్రాంత అభివృద్ధి కూడా జరుగుతుంది. కావున ఈ ప్రాంతంలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయి ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవాలి అని ఎస్ఐ కి ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది. గతంలో ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేవు అదేవిధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి. ఎవరి వైపు న్యాయం ఉంటుందో పోలీసు వారి వైపు ఉండాలి అన్నారు. ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు తెలియజేయు ఏమనగా ఏదైనా బాధ ఇబ్బంది ఉన్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని 24లి7 పోలీసులప్పుడు అందుబాటులో ఉంటుందని బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ధర్మారం పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి గారు అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.




# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది.వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది.ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

# గంజాయి తరలిస్తున్న కేసులో వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలుశిక్ష

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 21 అక్షరం న్యూస్**
గంజాయి ట్రాన్స్పోర్ట్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల కఠిన కారగారా జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 5 ,000 రూపాయల జరిమానా విధించినారు పోలీస్ స్టేషన్ పెద్దపల్లి రూరల్ నేరస్తుల వివరాలు 1.సయ్యద్ సలీం, ఆర్/ఓ పెద్దపల్లి 2. అమరదీప్ కుమార్ ఆర్/ఓ బీహార్ స్టేట్ కేసు యొక్క వివరాలు ఫిర్యాదు ఎస్ హెచ్ఓ. బసంతనగర్ పిఎస్. ఫిర్యాది 04/07/2020 వ సంవత్సరంలో పై ఇద్దరు వ్యక్తులు నిజామాబాద్ లో లోని గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి 2కిలోల గంజాయిని రూ.10,000 కొని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కొక్క ప్యాకెట్ ను 150 నుండి 200 విక్రయించుటకు బొంపల్లి గ్రామంలో తిరుగుతుండగా అనుమానంతో పట్టుకోని విచారించగా పై విషయము తెలిపినారు అప్పటి బసంతనగర్ ఎస్సై జానీ పాషా గారు ఎఫ్ఐఆర్ చేసి పెద్దపల్లి సీఐ అయిన ఏ.ప్రదీప్ కుమార్ కేసును పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయడం జరిగింది జిల్లా జడ్జి పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిగింది కే. సునీత జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తులు నేరం చేసినట్లు ఋజువుకావడ%శీ% వలన ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల కాలం కఠిన కారగారా జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 5,000%ఎ%రూపాయల జరిమానా విధించారు నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారని పెద్దపల్లి డిసిపి. పి. కరుణాకర్ మరియు జి.కృష్ణ ఏసీపీ పెద్దపల్లి పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ కే. ప్రవీణ్ కుమార్ ఎస్సై.మల్లేష్ పెద్దపల్లి రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్. ఎస్.వెంకటేశ్వర్లు హెచ్ సి.2330 సియంఎస్ పి.కోటేశ్వర రావు హెచ్ సి 2465 లను రామగుండం అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. డిఐజి ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు

# హెల్తీ డ్రింక్‌తో 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..
సమ్మర్‌లో హైడ్రేషన్ కోసం చాలా మంది రకరకాల పానీయాలు తీసుకుంటారు. అయితే, మనం తీసుకునే పానీయాలు కేవలం హైడ్రేషన్ కోసం మాత్రమే కాకుండా మనకు రోగనిరోధక శక్తిని పెంచేలా సహాయపడే పోషకాలను కలిగి ఉండాలి. ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. రోగనిరోధక శక్తి..వేసవి కాలం వేడిని మాత్రమే కాకుండా ఇన్ఫెక్షన్లు, కాలానుగుణ ఫ్లూ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. పసుపు, అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు అనారోగ్యాలకు చెక్ పెడతాయి. ఈ రెండు సహజంగా రోగనిరోధక శక్తిని పెంచేలా పనిచేస్తాయి. మీ శరీరం ఇన్ఫెక్షన్లను నిరోధించడంలో అల్లం, పసుపు నీరు ఎంతగానో సహాయపడుతుంది.
2. జీర్ణక్రియ..వేసవిలోట అల్లం, పసుపుతో కలిపిన హెల్తీ డ్రింక్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. పసుపు పేగులోని మంటను తగ్గిస్తుంది. ఉదయం పూట అల్లం, పసుపు నీరు తాగితే ఉబ్బరం తగ్గిపోవడంతో పాటు పేగు ఆరోగ్యంగా ఉంటుంది.
3. సహజ డిటాక్సిఫైయర్..వేడి వాతావరణం తరచుగా శరీరంలో అలసట, టాక్సిన్ పేరుకుపోవడానికి దారితీస్తుంది. అల్లం, పసుపు నీరు కాలేయ పనితీరుకు సహాయపడుతాయి. వాటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు రక్తాన్ని శుభ్రపరచడానికి, చర్మంను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది .
4. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది..వేసవిలో చాలా మంది ఎక్కువగా కీళ్ల నొప్పులు, వాపు సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి అల్లం, పసుపుతో కలిపి చేసిన హెల్తీ డ్రింక్ ఎంతగానో సహాయపడుతుంది. ఈ పానీయం వాపును తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నొప్పిని కూడా త్వరగా తగ్గిస్తుంది.
5. చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది..డీహైడ్రేషన్, వేడి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అల్లం, పసుపు నీరు ముఖంపై ఉన్న మొటిమలను తగ్గించడం మాత్రం కాకుండా, సూర్యరశ్మి వల్ల కలిగే నష్టాన్ని కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా, చర్మానికి లోపలి నుండి సహజమైన మెరుపును ఇస్తుంది.

# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు లెమన్ గ్రాస్ టీ తాగవచ్చా..



పాలతో తయారుచేసే సాధారణ టీ, గ్రీన్ టీల కంటే నిమ్మ గడ్డితో చేసే టీని సహజ హెర్బల్ పానీయంగా పరిగణిస్తారు ఆరోగ్య నిపుణులు. కెఫీన్ లేని లెమన్ గ్రాస్ టీ తాగితే లెక్కలేనన్ని ఉపయోగాలు. మరి, బీపీ లేదా షుగర్ ఉన్నవారికి ఈ టీ తాగితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తాగొచ్చా.. తాగకూడదా..ఈ రోజుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి శ్రద్ధ తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. తినే, తాగే ప్రతి పదార్థం గురించి అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఇన్ఫ్లుయెన్సర్లు చెప్పే టిప్స్ ఆచరణలో పెడుతున్నారు. అలా ఈ మధ్య ఫుడ్ అండ్ హెల్త్ వ్లోగర్స్ వల్ల లెమన్ గ్రాస్ టీ బాగా ట్రెండ్ అయింది. కెఫీన్ అసలే లేని ఈ హెర్బల్ టీ వల్ల బరువు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుందనేది వాస్తవమే. అయినప్పటికీ నిమ్మగడ్డితో చేసిన టీ అందరికీ ఇది సురక్షితమా.. కాదా.. అని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.
నిమ్మగడ్డి టీ ఉపయోగాలు.. వేగంగా బరువు తగ్గేందుకు, జీర్ణక్రియ మెరుగుపర్చేందుకు లెమన్ గ్రాస్ టీలోని ఔషధ గుణాలు ఎంతో ఉపయోగపడుతాయి. ఇది తాగిన వెంటనే ఉత్సాహం వస్తుంది. డీ హైడ్రేషన్ సమస్య తొలగిపోతుంది. ఒత్తిడి తగ్గిపోయి హుషారుగా ఉంటారు. నిమ్మగడ్డిలోని విటమిన్ రోగనిరోగధశక్తిని పెంచి ఏ వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. టిటాక్సిఫైయింగ్ గుణాల వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడి కాంతివంతంగా కనిపిస్తారు.
లెమన్ గ్రాస్ టీ అందరికీ సరిపడకపోవచ్చు. అది తెలియక సోషల్ మీడియాలో చూసి ఆలోచించకుండానే లెమన్ గ్రాస్ టీ తాగడం ప్రారంభిస్తే అది ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. ముఖ్యంగా ఈ వ్యక్తులు దీన్ని తాగకూడదు.
1. ప్రెగ్నెన్సీ.. గర్భిణీ స్త్రీలు లెమన్ గ్రాస్ టీ తాగితే గర్భాశయ సంకోచించి హానికరం కావచ్చు. రక్తపోటులో మార్పులు రావచ్చు. కాబట్టి, గర్భిణీ స్త్రీలు నిమ్మకాయ టీని నివారించాలి లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దానిని తీసుకోవాలి. అలాగే పిల్లలకు పాలిచ్చే స్త్రీలు కూడా ఈ టీ తాగకూడదు.
2. తక్కువ రక్తపోటు.. లెమన్‌గ్రాస్ టీ తాగితే శరీరంలోని మలినాలు మూత్ర విసర్జన ద్వారా తొలగిపోతాయి. ఇది శరీరం నుంచి అదనపు నీరు, సోడియంను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కానీ, ఈ టీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. ఎందుకంటే ఇది రక్తపోటును మరింత తగ్గిస్తుంది. బలహీనత, తల తిరగడం, మూర్ఛ వంటి సమస్యలను కలిగిస్తుంది.
3. కిడ్నీ, కాలేయ సమస్యలు ఉన్నవారు.. లెమన్‌గ్రాస్ టీ శరీరాన్ని డీటాక్సిఫైయింగ్ చేయడంలో సహాయపడుతుంది. అప్పటికే మూత్రపిండాలు లేదా కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారికి మాత్రంఇది హానికరం.
4. మెడిసిన్స్.. ఏవైనా వ్యాధులకు మందులు వాడుతున్నట్లయితే నిమ్మగడ్డితో చేసిన టీ తాగకపోవడమే మంచిది. ముఖ్యంగా మీరు మధుమేహం, రక్తపోటు, రక్తం పలుచబరిచే మందులు లేదా మూత్రపిండాలకు సంబంధించిన మందులు తీసుకుంటుంటే.. అది వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు లేదా పెంచవచ్చు. కాబట్టి, వైద్యుడి సలహా లేకుండా దీనిని తీసుకోకూడదు.
5. అలెర్జీలు..కొంతమందికి నిమ్మగడ్డి అలెర్జీ కావచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా మరేదైనా అలెర్జీ సమస్యలు ఎదురైతే వెంటనే ఈ టీ తీసుకోవడం మానేయండి.

# ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే డేంజర్..



మన రోజువారీ ఆహారంలో వివిధ రకాల ఆహారాలు ఉంటాయి. అయితే, ఈ ఆహార పదార్థాలను ఉప్పుతో తింటే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..ఉప్పు లేకుండా ఏ ఆహారం తినలేం. అది లేకుండా ఏ వంట చేసినా దాని రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అలా అని అన్ని ఆహారాలలో ఉప్పు వేసుకోవడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హానికరం అని అంటున్నారు. కొన్ని ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే మన ఆరోగ్యానికి ప్రాణాంతకం అని చెబుతున్నారు. అయితే, వేటిని ఉప్పుతో కలిపి తినడం మంచిది కాదో ఇప్పుడు తెలుసుకుందాం..
పెరుగు..ఆయుర్వేదం ప్రకారం, పెరుగును ఉప్పుతో తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇంట్లో తయారుచేసిన పెరుగులో సహజ ఉప్పు ఉంటుంది. పెరుగులో ఉప్పును కలిపి తినడం వల్ల ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా చనిపోతుంది. అంతేకాకుండా, ఉప్పు రక్తపోటును కూడా పెంచుతుంది. కాబట్టి, పెరుగును తినేటప్పుడు ఉప్పును వేసుకోకపోవడం ఆరోగ్యానికి మంచిది.రసం..చాలా మంది రసంలో రుచిని పెంచడానికి ఉప్పు వేస్తారు. అయితే, ఉప్పు రసంలోని పోషకాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. రసంలో మనం ఉప్పు వేస్తే దానిలోని పోషకాలు శరీరానికి అందవు. మనం రసంలో ఉప్పు కలపడం వల్ల ఉప్పు పరిమాణం పెరుగుతుంది. కాబట్టి, కూరగాయల రసాలు లేదా పండ్ల రసాలను తీసుకునేటప్పుడు ఉప్పు లేకుండా తీసుకోండి.ఫ్రూట్ సలాడ్..మీరు పండ్ల రసంలో ఉప్పు వేసుకోవడం లేదా ఉప్పు కలిపిన పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఉప్పు కలిపిన పండ్లు నీటి నిలుపుదల సమస్యలను కలిగిస్తాయి. ఇది శరీరంలో వాపుకు కారణమవుతుంది. ఈ కారణంగా రక్తపోటు, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

## నిశ్చితార్థ వేడుకల్లో టిఆర్ఎస్ శ్రేణులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-21(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దబ్బెడ రేణుక కూతురు నిశ్చితార్థ వేడుకలో ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు కాబోయే నూతన వధువు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్,ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,ముస్తాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మెంగాని బాల్ లక్ష్మి, మహిళా నాయకురాళు కుర్ర సావిత్రి,మెంగాని స్వర్ణ , కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మాజీ ఉప సర్పంచ్, శాడా శ్రీనివాస్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కంచంనర్సింలు,ఎండీ జాహింగిర్,వంగూరి దిలీప్ వెంకట్ పాల్గొన్నారు

## మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సి ఇ ఐ ఆర్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేసిన ఎస్ఐ క్రాంతి కుమార్



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండల కేంద్రంలో జక్కు దేవేందర్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించి దేవేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ లో ఫిర్యాదు చేస్తే ఫోను సులభంగా ట్రేస్ చేసి గుర్తించవచ్చు అని అన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధంఎస్సై దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 21(అక్షరం న్యూస్)

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అలా ఎవరైనా సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఎస్సై దికొండ రమేష్ పేర్కొన్నారుఈ సందర్భంగాఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం మరియు గుంపుల శ్రీరామభద్ర దేవాలయం, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు మరియు కార్యాలయాలు, ఓదెల మోడల్ స్కూలు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఓదెల డబల్ బెడ్ రూమ్ కాంప్లెక్స్, ఓదెల మండల గ్రామాలలో గల వివిధ బహిరంగ ప్రదేశాలలో పరిసర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించ రాదు, సేవించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారుశాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## గణేష్ మండపాలకి ఆన్లైన్ లో నమోదు తప్పనిసరి చేసుకోవాలి

- **ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**



కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 21/ అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలంలోని గ్రామాలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత, బందోబస్తు దృశ్య ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసుకోవాలి అని ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని , ఆన్లైన్లో అప్లై చేసుకున్న ఫామ్ పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ వాలంటీర్లు ఏర్పాటు చేసుకుని వారు ఎల్లప్పుడూ గణేష్ మండపాల వద్ద అందుబాటులో ఉండాలి అని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలు క్లియర్ చేసుకోవాలని లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

# యూరియ పై కేటీఆర్ సన్నాయి నొక్కులు

- **మాజి మంత్రి కేటీఆర్ పై ఆది శ్రీనివాస్ ఫైర్**
- **రైతు లను రెచ్చ కొట్టడమే పనిగా పెట్టుకున్నారు**
- **యూరియ ఎవరి పరిధిలో ఉంటుందో తెలియదా?**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )

యూరియా అనేది రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసేది కాదని 10సంవత్సరాలు మంత్రి గా ఉన్నా కేటీఆర్ కు తెలియదా అని ఆది శ్రీనివాస్ ఫైర్ అయ్యారు గురువారం ముస్తాబాద్ మండలం లో పలు కార్యక్రమలకు హాజరైన ఆది శ్రీనివాస్ పాత్రికేయు లతో మాట్లాడారు.యూరియా కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలంగాణ కు సరిపడ యూరియ ఇవ్వాల్ని పలు లేఖ ల ద్వారా స్వయంగా వెళ్లి కలసిన సందర్భంలో కేటీఆర్ మాట్లాడాం హాస్యాస్పదం అన్నారు ఖరీఫ్ సీజన్ కు 9లక్షల 80వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రం రావు 12లక్షలు ఇచ్చామని అంటున్నాడని,బీజేపీ బీ ఆర్ ఎస్ రైతుల ను మభ్యపెట్టాలని చూస్తుంది అని అన్నారు 8లక్షల30వేల మెట్రిక్ టన్నుల యూరియ రావాల్సింది ఉందని ఇంకా 5లక్షలు 42వేల మెట్రిక్ టన్నులు ఇచ్చారాని ఇంకా ఇంకా 2లక్షలు 88మెట్రిక్ టన్నులు రావాల్సివుంది అన్నారు.యూరియా సరఫరా భారతీయ జనతా పార్టీ అని (కేంద్రం)పై కేటీఆర్ ఎందుకు మాట్లాడాలేకపోతుండు అని ఏద్దేవా చేశారురైతుల కు సకాలంలో యూరియా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది దీనిపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో చర్చించమని తెలిపారు యూరియ కోసం కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తామని కేటీఆర్ గాని బీ ఆర్ ఎస్ పార్టీ కేంద్రం పైన ఒత్తిడి తేవాలనియూరియా ను రాజకీయ లకు ముడి పెట్టవద్దని సూచించారు.యూరియా అనేది కేంద్రప్రభుత్వం ను అదనంగా ఇవ్వుమని అడగడం లేదని ఇవ్వవలసింది ఇవ్వుమని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ లో ఎంపీ లు యూరియా కోసం ఎంపీలు ధర్నా చేస్తే బీజేపీ, టి ఆర్ ఎస్ ఎంపీలు ఎందుకు మద్దతు తెలపలేదని ప్రశ్నించారు. పలు గ్రామాల రైతులు యూరియ కోసం ఆది శ్రీనివాస్ ను కలువడంతో జిల్లా వ్యవసాయ అధికారి తో మాట్లాడి సమస్య ను పరిష్కరించాల్ని అదేశించారు. వీరి వెంటc మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఏం సి చైర్మన్ తలారి రాణి నర్సింలు కరీంనగర్ పార్లమెంట్ కో- కన్వీనర్ చక్రధర్ రెడ్డి మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగజ్జెల రాజు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )

విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో పాల్గొని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరిక ధారుఢ్యనికి దోహదపడతాయని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతుగల్ నందు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం మండల విద్యాధికారి ఎస్జిఎఫ్ గేమ్స్ మండల అధ్యక్షులు నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ ఆటలు మానసికోల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలకు కు బహుమతులు అందించిన బహుమతుల ప్రదాత ఏళ్ల బాల్ రెడ్డి, క్రీడా కారులకు భోజన వసతి కల్పించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ కో కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు మొదటి రోజు బాలికల ఆటల్లో .కబడ్డీ మొదటి బహుమతి కేజీబీవీ ముస్తాబాద్ పాఠశాల రెండో బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ పాఠశాల వాలీబాల్ మొదటి బహుమతి కేజీబీవీ ముస్తాబాద్ రెండో బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ కోకో మొదటి బహు మతి జడ్పీ హెచ్ ఎస్ ముస్తాబాద్ పాఠశాల రెండవ బహుమతి కేజీబీవీ ముస్తాబాద్ .గెలుపొందారు వాటిని గెలుపొందిన జట్లకు అందచేసారు ఈ కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావు ఎస్ జి ఎఫ్ కన్వీనర్ అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు



## సెప్టెంబర్ మొదటి వారంలో కేటీఆర్ భద్రాచలం పర్యటన జయప్రదం చేయండి

- **భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండా ఎగరాలి**
- **స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలి**
- **బిఆర్ఎస్ భద్రాచలం మండల విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 21 /అక్షరం న్యూస్ :

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ పర్యటన భద్రాచలంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఉంటుందని కేటీఆర్ పర్యటన సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు..గురువారం స్థానిక హరిత హోటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ గ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు, కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు..ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు.

## ముస్తాబాద్ మల్టీ స్పెషల్టీ ఆసుపత్రిని

# ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-21(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లో పాత రాజి రెడ్డి ఆసుపత్రి భవనం లో నూతనంగా ఏర్పటు చేసిన ముస్తాబాద్ మల్టీ స్పెషల్టీ ఆసుపత్రి ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కృషి చేయాలని సూచించారుపేద ప్రజలకు తక్కువ ధరతో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని యాజమాన్యానికి సూచించారు అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు సంతోష్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యాన్ని అందించేందుకు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఆసుపత్రి సేవలను పొందడంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడం, విశ్వసనీయ



సేవలను అందించటమే లక్ష్యంగా ముస్తాబాద్ హాస్పిటల్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారువైద్యులు



మాట్లాడుతూఎన్నో ఆసుపత్రులు ఉన్నా ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని అందించడమే కాకుండా సామాన్యప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సదుపాయాన్ని హైదరాబాద్ తరహాలో కల్పిపించమన్నారు. ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, ప్లాస్టిక్ సర్జరీ,గైనిక్ ,న్యూరో తదితర వైద్య సదుపాయాలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముస్తాబాద్ మండల ప్రజలు ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నరసయ్య, సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి, కార్మినగర్ కాంగ్రెస్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రదర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ వెలముల రాం రెడ్డి. వివిధ పార్టీల నాయకులు స్థానికులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి ఎస్సై దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 21

(అక్షరం న్యూస్) విద్యార్థినీ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివి అత్యున్నత స్థానం పొందాలని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగాఓదెల ఓదెలలోని మోడల్ స్కూల్ విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారుఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి ఉపాధ్యాయులు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలి అసభ్యంగా పోరాడితే ప్రవర్తించకూడదు. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారుకార్యక్రమంలో ఎస్ఐ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు శుద్ధ జలయంత్రం బహుకరణ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )

ఎంత ఎత్తుకు ఎదిగినా తాము చదివిన పాఠశాలను వాళ్ళు మరిచిపోలేదు. దాదాపు పాతికేళ్ల కిందట1982-83




లో పదో తరగతి పూర్తి చేసుకుని బయటకు వచ్చిన వారు..



వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. జీవితాన్ని హ్యాపీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి చేతనైన సాయం చేసేందుకు ముందుకొచ్చారు ఈ క్రమంలో పాఠశాల కు రూ, 40000వేల రూపాయలు వెచ్చించి పాఠశాలకు ఫ్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్ బహూకరించి ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు త్రాగు నీరు అందించాలనే సంకల్పంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందించడం జరిగింది అని వారు తెలిపారు.పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శుద్ధ జల సేవనంతో విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఉండేందుకు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు అభిప్రాయపడ్డారుపాఠశాలకు పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమన్నారు.పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని హెచ్ఎం కోరారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముల స్వామి, పాక్స్ డైరెక్టర్ ఆవునూరి సతీష్ చందర్ రావు మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, సౌల్ల క్రాంతి కుమార్, వేణు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

## చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్ట్ 21 /అక్షరం న్యూస్ :

ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి. రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ.. హిందీ పండిట్ ఏ.వి. రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## రాజుపేట గ్రామ పటేల్ కాకా శాంతమ్మ కు సిపిఎం నివాళి..



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 21 /అక్షరం న్యూస్ :

పట్టణం శివారు ప్రాంతంలో ఉన్న రాజుపేట కాలనీ (ఒకప్పుడు రాజుపేట గ్రామం) నివాసముంటున్న గ్రామ పటేల్ కాకా శాంతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందినది. సిపిఎం భద్రాచలం పట్టణ నాయకులు ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.. నేడు రాజుపేట కాలనీగా అభివృద్ధి చెందిన ప్రాంతం గత 40 సంవత్సరాల క్రితం రాజుపేట ఆదివాసి గ్రామంగా ఉండేదని, ఆ గ్రామ పెద్దమనిషిగా పటేల్ గా ఉన్న శాంతమ్మ నిజాయితీగా ఎవరికి ఏ సమస్య వచ్చినా స్పందించేదని అన్నారు. సిపిఎం పార్టీ అభిమానిగా తన తుది శ్వాస వరకు కొనసాగారని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. కాక శాంతమ్మ కుమార్తె కాకా రమణ నేడు సిపిఎం రాజుపేట శాఖ కార్యదర్శిగా పనిచేస్తుందని వారు అన్నారు. కాకా శాంతమ్మకు నివాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ప్రసాద్ రావు, ఎం.భాస్కర్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, డి కనక శ్రీ, పార్టీ సభ్యులు మంగమ్మ, బేబీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

## పాత మార్కెట్ నందు అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి. .. సిఐటియు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 21 /అక్షరం న్యూస్ :



నెహ్రూ మార్కెట్ నందు ఈరోజు తెల్లవారుజామున జరిగిన బ్లీచింగ్ ఫైరింగ్ ప్రమాదంలో నష్టపోయిన పండ్లవర్ధక సంఘం వాళ్ళని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న సిఐటియు నాయకులు, ఈరోజు తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరిగి ఫైరింగ్ లో పెద్ద ఎత్తున మంటలు పైకెగసి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు పూర్తిగా ధ్వంసం అయినాయని ఆ షాపులలో ఉన్నటువంటి బ్లీచింగ్ పౌడర్ ఒత్తిడికి లోనై బ్లాస్ట్ అయిన సంఘటనలో షట్టర్ కూడా ఊడిపోయి దూరంగా పడి అటూ ఇటూ ఉన్న రెండు షాపులు పూర్తిగా దగ్ధమైనాయని పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆ చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు లోనైనారని తెల్లవారుజామున కాబట్టి ప్రాణ నష్టం జరగలేదని, అదే పగలయితే చాలామంది వ్యాపారులు చుట్టుపక్కల ఉండే వారిని చాలా తీవ్ర నష్టం జరిగేదని కానీ పక్కనున్నటువంటి రెండు పండ్ల షాపులలో ఉన్నటువంటి ఐదు నాలుగు చక్రాల బండ్లు పూర్తిగా కాలిపోయినాయని సుమారు లక్ష రూపాయల పండ్లు మొత్తం ఖాళీ బూడిదయ్యాయని కావున ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని దీనికి కారకులు ఎవరని ఆ నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని సిఐటియు నాయకులు, ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్ బాబు,లు డిమాండ్ చేశారు. కావున అధికారులు దీనిపై దర్యాప్తు జరిపి నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా జరిగిన పై రింగ్ షాపుల్ని సిఐటియు నాయకులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారని కావున అధికారులు ఊరికి నడిబొడ్డులో ఇలాంటి ప్రమాదకరమైన బ్లీచింగ్ పౌడర్ లాంటి వాటికి స్టాక్ పెట్టుకోవటానికి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని మరలా ఒకసారి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని అధికారులను కోరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మరియు పండ్ల వర్తక సంఘం నాయకులు, వి రాము బాలాజీ, వాసు, శ్రీను, రాము, జానీ, బాలకృష్ణ, అనేకమంది పండ్ల వర్తక సంఘం నాయకులు, సిఐటియు, నాయకులు పాల్గొన్నారు

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగుండాలి..

- **గోదావరి ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి....సిపిఐ డిమాండ్**
- **సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 21 /అక్షరం న్యూస్ : గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తీవ్రస్థాయిలో గోదావరి వరదలు పేరుగుతున్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ విజ్ఞప్తి చేశారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదిలోకి వరద తీవ్రత పెరిగిందని, మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉన్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్ట్ ను ప్రజలకు తెలియజేస్తూ, హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు. అధికారులందరూ ముంపు ప్రాంతాలలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని, పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. గోదావరి కరకట్ట స్లూ ఈజ్ లు వద్ద ఇరిగేషన్ అధికారులు కేంద్రీకరించి పనిచేయాలని అన్నారు. గోదావరి వరద పెరిగే కొద్దీ రహదారులు మూతపడి రాకపోకలు బంద్ అయ్యే అవకాశం ఉన్నందున నిత్యవసర వస్తువులన్నీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేతలు

హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్ )

మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ- మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ- సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు- పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ-ఎల్ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

## లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం

- **ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన**
- **తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(అక్షరం న్యూస్ )

లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది.భారత్- చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు- సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ-వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు.

వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ- అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు-.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

## మాదాపూర్‌లో ఆక్రమిత స్థలంలో కట్టడాలు


- **ఫిర్యాదుతో స్పందించి కూల్చివేసిన హైడ్రా**
- **సుమారు 400 కోట్ల విలువ భూమికి ముక్తి**

హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్ )

హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణజలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు- రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు- సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు- చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు- హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

హైదరాబాద్,ఆగస్ట్21 (అక్షరం న్యూస్ )



కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు

అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుదున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు.140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది.అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# తీజ్ ఉత్సవాలు గిరిజన సాంప్రదాయానికి ప్రతీక

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )

తీజ్ ఉత్సవాలు గిరిజన సం స్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం ముస్తాబాద్ మండలం లోని సేవాలాల్ తండాలో బంజారా తీజ్ ఉత్సవాలలో సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అన్నారు

ఈ సందర్భంగా యువతి యువకులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక తీజ్ పండగ అని





ఎమ్మెల్యే తెలిపారు. యువతులు తమ కోరిక నెరవేరాలని 9 రోజుల పాటు గోధుమ విత్తనాలను నారుగా పెంచి, భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసి కుటుంబంతో సరదాగా చేసుకునే పండగ ఇదన్నారు. గిరిజనులందరికీ తీజ్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సింలు, నాయకులు, ప్రజలు ఉన్నారు

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

**పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం**

**కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం**

పాకిస్థాన్?తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీ?లో భాగంగా పాకిస్థాన్? జట్టు భారత్?కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్?లో భారత్?ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్?–పాకిస్థాన్? అంతర్జాతీయ మ్యాచ్?లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్? ఛార్టర్? ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్?లో భాగంగా పాకిస్థాన్?లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి




నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్– పాకిస్థాన్? మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్?– పాక్ మ్యాచ్? జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్– పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్–పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్? కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్?లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

## సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

**అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ**

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగిం చింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయన తో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు.

## విశ్వంభర వాయిదాతో అనిల్‌లో ఆనందం




మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న విశ్వంభర సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడడంతో అనిల్ రావిపూడికి కలసి వచ్చిందన అంటున్నారు. 2026 సమ్మర్ లో దీన్ని రిలీజ్ చేస్తున్నామన్నారు. వీఎఫ్ ఎక్స్ భారీగా ఉందని.. అందుకే డిలే అవుతుందన్నారు. అనిల్ రావిపూడితో తీస్తున్న మెగా 157 మూవీ తర్వాతనే ఇది రాబోతోంది. మొన్నటి వరకు దానికంటే ముందే వస్తుందనే ప్రచారం ఉండేది. ఇప్పుడు రాకపోవడంతో అనిల్ రావిపూడికి పండగే. ఎందుకంటే తన సినిమా ముందే విడుదలవుతుందని భావిస్తున్నారు. ఆయన సినిమా వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే తన సినిమా కంటే ముందు విశ్వంభర వచ్చి పెద్ద హిట్ అయి ఉంటే ఆ ప్రెషర్ అంతా అనిల్ మీద ఉండేది. విశ్వంభర కంటే అనిల్ సినిమా పెద్ద హిట్ కావాలనే ఒత్తిడి ఉండేది. కచ్చితంగా మెగా 157తో పెద్ద హిట్ ఇవ్వాలని మెగా ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వచ్చేది. ఎలా చూసినా అనిల్ కు ఇబ్బందే. ఇప్పుడు విశ్వంభర తన సినిమా తర్వాత వస్తోంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా తన సినిమాను రిలీజ్ చేసుకోవచ్చు. అనిల్ సినిమా ఏ మాత్రం హిట్ అయినా అది విశ్వంభరకు కలిసొస్తుంది. విశ్వంభర మార్కెట్ ఇంకా పెరుగుతుంది. కాబట్టి అనిల్ కు ప్రశంసలే తప్ప విమర్శలు రావన్నమాట.




## హోటల్‌కు రమ్మన్న రాజకీయ నాయకుడు

**మళయాల నటిరిని ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు**

మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ– నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి , మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

## శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు



తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.

## సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ



ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ధి చేకూరనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609